హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.124	180	205
సూర్యాపేట	రూ.120	175	190
నల్లగొండ	రూ.124	180	205


ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 18.4

నేడు భోగి

పట్నం నుంచి పల్లెలకు ప్రజల పయనం

జాతీయ రహదారులపై కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జాం

పట్నంనుంచి పల్లెలకు చేరిన ప్రజలతో అంతటా పండుగ శోభ సంతరించుకుంది.. ఉద్యోగం, ఉపాధి, చదువులకోసం ఎక్కడకు వెళ్లినా.. సంక్రాంతికి ఊరికి చేరుకొని సంబరాలు చేసుకోవడం ఆనవాయితీ. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల యోగక్షేమాలు, కులాసా కబుర్లతో గ్రామ కూడళ్లకు కొత్త కళవచ్చింది. వాకిళ్లలో కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, నవధాన్యాలతో ముస్తాబుచేశారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ఈ మూడు రోజుల పండుగ అద్దం పడుతోంది. అదే విధంగా జిల్లాలోని జాతీయ రహదారులపై వాహనాల రద్దీ కొనసాగింది. హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారులపై శనివారం కూడా వాహనాల రాకపోకలు కొనసాగాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్, నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్‌గేట్ల వద్ద వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. చౌటుప్పల్ మండలం ధర్మాజిగూడెం వద్ద వాహనాల మళ్లింపు వల్ల హైదరాబాద్‌వైపు మూడు కిలోమీటర్లు, ఇటు చౌటుప్పల్ పట్టణంవైపు మూడు కిలోమీటర్ల ట్రాఫిక్ జాం అయ్యింది. దీంతో గంటన్నరపాటు ఇటు చిన్నారులు, అటు వృద్ధులు వాహనాల్లో ఇబ్బందులు పడ్డారు. ఆ తర్వాత పోలీసులు రంగప్రవేశం చేసి సమస్యను పరిష్కరించడంతో వాహనాల రాకపోకలు నెమ్మదిగా కొనసాగాయి. శనివారం అర్ధరాత్రి వరకూ టోల్‌గేట్లు రద్దీగా కన్పించాయి.



పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ

కుటుంబ సమేతంగా సంక్రాంతి జరుపుకోవాలి: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మంత్రి



భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలంతా కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో జరుపుకోవాలి. చెడును మంటల్లో ఆహుతి చేసి మంచి చేయాలనేదే భోగి పండుగ అర్థం. ప్రజలు సామూహిక భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలి. రంగురంగుల రంగవల్లుల నడుమ ఊరు వాడల్లో సంక్రాంతి సంబురాలను సంతోషంగా నిర్వహించాలి.

సంక్రాంతి పండుగ వైభవంగా నిర్వహించాలి : గుత్తా, శాసన మండలి చైర్మన్



సంక్రాంతి పండుగను మన సంస్కృతి, సంప్రదాలు ప్రతిబింబించేలా వైభవంగా నిర్వహించాలి. తెలుగు ప్రజలకు గొప్ప పండుగ సంక్రాంతి. కుటుంబ సభ్యులంతా కలిసి సుఖ సంతోషాలతో పండుగ నిర్వహించాలి. పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఆ భగవంతుడిని కోరకుంటున్నా. మూడు రోజుల పాటు జరిగే ముచ్చటైన పండుగ సంక్రాంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.

అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు: జగదీష్‌రెడ్డి, మాజీ మంత్రి



తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు. సంస్కృతి, సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి సంక్రాంతి పండుగ ప్రతీక. ప్రజల కష్టాలు భోగి మంటలల్లో కాలి బూడిదై రైతుల శుభం జరగాలి. అందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు.



గాలిపటమా పదపద

శతాబ్దాలుగా అలరిస్తున్న పతంగులు

7లో..




పిండి వంటలకు గిరాకీ

తయారీదారులకు భలే డిమాండ్

సంక్రాంతి వేళ బారులుతీరుతున్న ప్రజలు

పండుగకు రాని రైతుబంధు



వ్యవసాయ రంగానికి పెట్టుబడి రూపంలో అందించాల్సిన రైతుబంధు సాయం మందకొడిగా సాగుతోంది. సంక్రాంతి పండుగ వరకు కూడా పెట్టుబడి చేతికి అందకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు 4,04,572మంది రైతుల ఖాతాల్లో రూ.159.45కోట్లు జమయ్యాయి.

– నల్లగొండ, సూర్యాపేట సిటీ

▸ పెట్టుబడి లేక రైతుల ఇబ్బందులు

▸ నిధుల విడుదలలో ప్రభుత్వ జాప్యం

గత ఖరీఫ్‌లో సాగుచేసిన పత్తిపంట దెబ్బతినడంతో పాటు దిగుబడి తగ్గింది. ఎకరాకు కనీసం 3నుంచి 4 క్వింటాళ్ల కూడా దిగుబడి రాలేదు. ఎకరాకు కనీసం 10 క్వింటాళ్ల దిగుబడి వస్తేనే రైతులు గట్టెక్కే పరిస్థితి ఉంటుంది. కాగా దిగుబడి తగ్గడంతో రైతులకు పెట్టుబడులు కూడా చేతికి అందక నష్టపోయారు. పెద్దగా పంటలు లేకపోవడంతో ఈ సంక్రాంతి పండుగ కూడా కళ తప్పింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధుపై పూర్తిస్థాయిలో దృష్టిసారించకపోవడంతో పెట్టుబడులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాసంగి సీజన్ ప్రారంభమై రెండున్నర నెలలు దాటినా రైతుబంధు అరకొరగానే మంజూరవుతోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రతీ వ్యవసాయ సీజన్‌లో ఆలస్యమైనా పూర్తిస్థాయిలో అందరి రైతులకు రైతుబంధు అందేది. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ.15వేల సాయం ఇస్తామని, కౌలు రైతులకు కూడా వర్తింపజేస్తామని హామీ ఇచ్చింది. అయితే ఖజనాలో నిధుల కొరత కారణంగా సీఎం రేవంత్‌రెడ్డి తగ ప్రభుత్వ హయాంలో రైతుబంధు సాయం ఎలా ఉందో ఈ సీజన్‌లోనూ అదే పద్ధతిన అమలు చేస్తామని ప్రకటించారు. అయితే ట్రెజరీల్లో నిధులు లేక పెట్టుబడి సాయం నత్తనడకన సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అమలు చేయాల్సిన రైతుభరోసాకు ఇప్పటి వరకు మార్గదర్శకాలు రూపొందించలేదు.

రైతుల ఖాతాల్లో రూ.159.45కోట్లు జమ

రాష్ట్ర ప్రభుత్వం గత నెల 11వ తేదీ నుంచి రైతుబంధు సాయాన్ని ప్రారంభించింది. పలు కారణాలతో రైతుబంధు సాయం ముందుకు సాగడం లేదు. రంగారెడ్డి జిల్లా ట్రెజరీ కార్యాలయం నుంచి నగదును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. పెట్టుబడి సాయంపై నేటికీ పర్యవేక్షణ చేయకపోవడంతో ఎన్ని ఎకరాలకు ఇప్పటి వరకు ఈ పథకాన్ని వర్తింపజేశారో కూడా సమాచారం అధికారుల వద్ద ఉండటం లేదు. వ్యవసాయశాఖ వెబ్‌సైట్‌లో సైతం ఎన్ని ఎకరాలకు పెట్టుబడి సాయం ఇచ్చారనే సమాచారాన్ని ఉంచలేదు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు 4,04,572మంది రైతుల ఖాతాల్లో రూ.159.45కోట్లు జమయ్యాయి. నల్లగొండ జిల్లాలో 5,42,106మంది రైతులకు రైతుబంధు అమలు కావాల్సి ఉంది. ఈ నెల 13వ తేదీ వరకు కేవలం 2,09,161మంది రైతుల ఖాతాల్లో రూ.81,16,21,736 నగదు జమ అయింది. ఇంకా 50శాతానికి పైగా రైతుల ఖాతాల్లో నగదు ఎప్పుడు జమ చేస్తారనేది స్పష్టత లేదు. జిల్లాకు మొత్తం రూ.624,13,37,629 రైతు బంధు కింద మంజూరు చేయాల్సి ఉంది. సూర్యాపేట జిల్లాలో 1,19,979 రైతులకు ఇప్పటి వరకు రూ.46,29,71,000 రైతుల ఖాతాల్లో జమయ్యాయి. యాదాద్రి జిల్లాలో మొత్తం 2.34మంది రైతులు ఉన్నారు. రైతు బంధు సాయం ఇప్పటి వరకు ఐదెకరాలు ఉన్న 75,432మంది రైతుల ఖాతాలో రూ.32కోట్లు జమయ్యాయి.

నెలాఖరు వరకైనా జమ చేసేనా?

ఇటీవల ప్రభుత్వం రైతుబంధుపై సమీక్ష నిర్వహించిన సందర్భంగా నెలాఖరులోగా అందరి రైతులకు పూర్తిస్థాయిలో పెట్టుబడి సాయాన్ని ఇస్తామని ప్రకటించింది. అయితే ఈ హామీ ఎంత వరకు నెరవేరుతుందో అని రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ నెలఖారులోగానైనా రైతుబంధు సాయం అందుతుందా లేక ఇదేవిధంగా జాప్యం చేస్తూ పథకాన్ని అమలు చేస్తారా అనేది సందేహంగా మారింది. వాస్తవానికి పంట పెట్టుబడి సాయం సీజన్ ప్రారంభంలో అందాల్సి ఉంది. అయితే గత ప్రభుత్వం జాప్యం చేయడం, ఆ తరువాత ఎన్నికలు, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రైతు బంధు మరింత జాప్యం అవుతూ వచ్చింది. రైతులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పు చేసి వ్యవసాయానికి పెట్టుబడి పెట్టారు. ప్రభుత్వం సాయం అందకపోవడంతో చేసిన అప్పుపై వడ్డీ భారం పడుతోంది. అప్పుల ఊబిలో కూరుకపోకముందే పెట్టుబడి సాయాన్ని అందజేయాలని రైతులు కోరుతున్నారు.

రైతులందరికీ పెట్టుబడి సాయం



రాష్ట్ర ప్రభుత్వం అందరి రైతులకు పూర్తిస్థాయిలో పెట్టుబడి సాయం అందించనుంది. ఇటీవల సమీక్ష సందర్భంగా ఈ నెలాఖరులోగా రైతుబంధు సాయం ప్రతి ఒక్కరి రైతు ఖాతాలో జమ చేస్తామని తెలిపింది. ఇప్పటికే జిల్లాలో రూ.81 కోట్లకుపైగా రైతుల ఖాతాలో జమ అయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ రైతుకు త్వరితగతిన పెట్టుబడి సాయం అందించాలని ఆదేశాలు జారీ చేసింది.

– పి.శ్రవణ్‌కుమార్, జేడీఏ, నల్లగొండ

యాదగిరిక్షేత్రంలో వైభవంగా

ధనుర్మాసోత్సవాలు

▸ నిత్య పూజలు..స్వామి సేవలో ప్రముఖులు

▸ భోగ్ సర్టిఫికెట్ అందజేత



ఆలయ తిరువీధుల్లో వెండి జోడు సేవలను ఊరేగిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జనవరి 13: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం నిత్యవిధి కైంకర్యాలు, ధనుర్మాసోత్సవాలు వైభవంగా కొనసాగాయి. ప్రభాతవేళ సుప్రభాతం, బిందెతీర్థంతో నిత్యపూజలు ఆరంభించిన అర్చకులు మొదటి ప్రాకార మండపంలో ధనుర్మాస వేడుకలను సంప్రదాయరీతిలో నిర్వహించారు. అర్చకబృందం తిరుప్పావై పాశుర పఠనం జరిపి పాశుర వైభవాన్ని వివరించారు. అనంతరం హోమం, నిత్యతిరుకల్యాణోత్సవం నిర్వహించి ఆండాల్ అమ్మవారిని, నారసింహుడిని దివ్యమనోహరంగా అలంకరించి వేర్వేరు సేవల్లో తీర్చిదిద్ది నీరాటోత్సవ వైదిక పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇదిలా ఉండగా స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మాజీ ఎంపీ బలరాంనాయక్, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కర్ణాటక మాజీ మంత్రి హెచ్.ఎం.రేవన్న, సెంట్రల్ జోన్ డీసీపీ శరత్‌చంద్రపవార్, ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ వేర్వేరుగా యాదగిరిక్షేత్రాన్ని సందర్శించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వీరు ప్రధానాలయంలోని స్వయంభువులను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం అర్చకులు వీరిని ఆశీర్వదించగా, దేవస్థాన అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఇదిలా ఉండగా యాదగిరిక్షేత్రంలో రాబోయే రోజుల్లో విశేష వేడుకలు కొనసాగనున్న నేపథ్యంలో గండి చెరువును గోదావరి నీటితో ఇరిగేషన్ అధికారులు నింపుతున్నారు. ఈ ప్రక్రియ సుమారు రెండు, మూడు రోజులు కొనసాగుతుందని ఇరిగేషన్ డీఈ బాలకృష్ణ తెలిపారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.38,76,091 ఆదాయం సమకూరినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

భోగ్ సర్టిఫికెట్ అందజేత

కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ పరిధిలోని ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికారిక సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి కమలావర్ధన్‌రావు ప్రతిష్టాత్మక బ్లిస్‌ఫుల్ హైజీన్ ఆఫ్ రింగ్ టు గాడ్ (భోగ్)సర్టిఫికెట్‌ను శనివారం దేవస్థాన అధికారులకు అందజేశారు. ముందుగా ఆయన ప్రధానాలయంలోని స్వయంభువులను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వదించగా, దేవస్థాన అధికారులు ఆయనకు స్వామివారి అభిషేకం లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అందజేసే భోగ్ (బ్లిస్‌ఫుల్ హైజీన్ ఆఫ్ రింగ్ టు గాడ్) సర్టిఫికెట్ కోసం భారతదేశంలోని 70కి పైగా ప్రముఖ దేవాలయాలు దరఖాస్తు చేసుకున్నాయని, కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక ఆడిట్ బృందం ఆయా దేవాలయాల్లో పలుమార్లు పర్యటించి స్వామికి నివేదన, విక్రయించే ప్రసాదాలు, ఉచిత అన్నప్రసాదాల తయారీ నాణ్యత, వంటశాల నిర్వహణతో పాటు చేసే విధానాలు, శుచి, శుభ్రత తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి అవగాహన కల్పించినట్టు తెలిపారు.

ఫైనల్ ఆడిట్ పూర్తయిన అనంతరం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంతో పాటు సిద్దిపేట జిల్లా వర్గల్ శ్రీవిద్యా సరస్వతి దేవస్థానాలు తెలంగాణ రాష్ట్రంలో తొలి సారిగా భోగ్ గుర్తింపు పొందినట్టు గత ఏడాది మార్చి 28న కేంద్రం ప్రకటించిందని వెల్లడించారు. ముందుగా ప్రోగ్రాం ప్రత్యేక నోడల్ అధికారి, అడిషనల్ ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలోని బృందం ఈ రెండు దేవాలయాల్లో నైవేద్యం, అన్నప్రసాదాల తయారు చేసే విధానాలను పరిశీలించి సిబ్బందికి అవగాహన కల్పించినట్టు పేర్కొన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి ప్రతిష్టాత్మక భోగ్ సర్టిఫికెట్ సాధించేందుకు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం ఎంతో కృషి చేసిందన్నారు. ఆయన వెంట ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారి డాక్టర్ ఎం.సుమన్‌కళ్యాణ్, ఇల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ముంచారు

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



గుట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విప్ అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్, జనవరి 13: బీఆర్‌ఎస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని నట్టేట ముంచారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం యాదగిరిగుట్టలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్ అధికారం పోయిందని మతిభ్రమించి ప్రభుత్వంపై పిచ్చికూతలు కూస్తున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు రాష్ట్రంలో చేసిన అరాచకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారన్నారు. టీఆర్‌ఎస్ నేతలు ఎన్నికూతలు కూసినా వచ్చే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కడతారన్నారు. ప్రాజెక్టులు నిర్మిస్తే పిల్లర్ల లీకేజీ, పరీక్షలు నిర్వహిస్తే పేపర్ల లీకేజీతో రాష్ట్రాన్ని అబాసుపాలు చేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ప్రాజెక్టులపై విచారణ జరిపిస్తుంటే తండ్రీ, కొడుకులు భుజాలు తరుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి పార్టీ అని, ఇలాంటి మాటలు మరోసారి పునరావృతం అయితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీపీ పీలు చీర శ్రీశైలం, అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేశ్‌యాదవ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, మనోహర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గుండ్లపల్లి ముత్యాలుగౌడ్ పాల్గొన్నారు.

సాహిత్యానికి సుద్దాల అశోక్‌తేజ సేవలు ఎనలేనివి

రావి నారాయణరెడ్డి సేవా సంస్థ సభ్యులు



సుద్దాల అశోక్ తేజను సన్మానిస్తున్న సేవా సంస్థ సభ్యులు

భువనగిరి రూరల్, జనవరి 13: సాహితీ లోకానికి సుద్దాల అశోక్‌తేజ చేస్తున్న సేవలు ఎనలేనివని రావి నారాయణరెడ్డి సేవా సంస్థ సభ్యులు అన్నారు. జాతీయ అవార్డు గ్రహిత సుద్దాల అశోక్ తేజను శనివారం హైదరాబాద్‌లో రావి నారాయణరెడ్డి సేవా సంస్థ సభ్యులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాహిత్యపరంగా సుద్దాల చేస్తున్న సేవలు, తెలంగాణ సాంస్కృతి ఉన్నతికి ఎంతో దోహదం చేస్తున్నాయన్నారు. రావి జీవిత విశిష్టత, ప్రజాసేవను ప్రతిబింబించే విధంగా నేటి తరానికి తెలియజేసే విధంగా ఓ పాటను రాయాలని కోరారు. స్పందించిన అశోక్ తేజ మాట్లాడుతూ తన తండ్రి సుద్దాల హనుమంతు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డి కలిసి నాడు నిర్వహించిన ఉద్యమ పోరాట కార్యక్రమాలను గుర్తుచేశారు. రావి మీద ఉన్న గౌరవంతో తప్పకుండా పాట రాస్తానని తెలిపారు. కార్యక్రమంలో చెరుకుపల్లి శ్రీనివాస్, భువనగిరి సత్యనారాయణ, విజయ్‌కుమార్, ఉదయ్‌కుమార్, రాజలింగం పాల్గొన్నారు.

కొనసాగుతున్న సంక్రాంతి సంబురాలు

రెండోరోజుకు జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు



తెలంగాణ సంబురాల్లో గ్రామీణ నేపథ్యం

భువనగిరి టౌన్, జనవరి 13: సంక్రాంతి సంబురాలు, జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు భువనగిరిలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. అర్ధరాత్రి వరకు సాగుతున్న వేడుకల్లో తెలంగాణ సంప్రదాయ కళల ను ప్రదర్శిస్తున్నారు. దేశ వాలి వాలీబాల్, కబడ్డీ పోటీలతోపా టు తెలంగాణపల్లె క్రీడలు గిల్లిదండా తదితర పోటీలను ప్రజ లు ఉత్సాహంగా తిలకిస్తున్నా రు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో సంబురాల నిర్వాహకులు, తెలంగాణ ఉద్యమకారుడు జిట్ట బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ పండుగల విశిష్టతను, గ్రామీణ క్రీడల ప్రత్యేకతను చాటే లక్ష్యంతో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ కళల పరిరక్షణకు తనవంతు సహకారం అందిస్తారన్నారు. అంతరించిపోతున్న గ్రామీణ క్రీడలు, సంప్రదాయ కళలను పరిరక్షిస్తూ కళాకారులకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ప్రతీ సంవత్సరం ఈతరహా వేడుకలు నిర్వహిస్తామన్నారు. గతంలో రాష్ట్ర, దేశ రాజధానులు హైదరాబాద్, డిల్లీలో కూడా నిర్వహించామన్నారు. అరరాత్రి భోగి మంటలు వెలిగించారు. తెలంగాణ కళాకారులు డాక్టర్ దరువు ఎల్లన్న, తెలంగాణ ధూం ధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు, రేలారే గంగా నాగదుర్గా, వర్షిణి తదితర కళాకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. స్థానిక నాయకులు, నిర్వాహకులు రాజేందర్‌రెడ్డి, గోమారి సుధాకర్‌రెడ్డి, అందె శంకర్, కుశంగుల రాజు, ఎస్‌కె అమిద్ పాషా, ఎండి అంజద్‌పాల్గొన్నారు.



వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

కేంద్ర పథకాలు ప్రజలకు అందాలి


కేంద్ర పరిశీలకుడు కమల వర్ధన్‌రావు



రెడ్లరేపాకలో మాట్లాడుతున్న కేంద్ర పరిశీలకుడు డాక్టర్ కమలవర్ధన్‌రావు

వలిగొండ, జనవరి 13: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని కేంద్ర పరిశీలకుడు కమల వర్ధన్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. సేంద్రీయ ఎరువులతో పండిన పంటలు ఆరోగ్యానికి మంచిదని, స్వీట్లు, ఉప్పును ఎక్కువగా వినియోగించవద్దని తెలిపారు. వ్యాయామం, నడక ప్రతీరోజు చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పరిపూర్ణాచారి మాట్లాడుతూ జిల్లాలోని 30సంవత్సరాలు దాటిన వారికి సీహెచ్‌సీ కేంద్రంలో ఎన్‌సీడీ ద్వారా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తున్నామని తెలిపారు. టీబీ నివారణలో భాగంగా తెమడ పరీక్షలు నిర్వహించి టీబీ వ్యాధిగ్రస్తులకు ప్రతీ నెల మందులు, పౌష్టికాహారానికి రూ.500 ఉచితంగా ఇస్తున్నామని సూచించారు. క్యాన్సర్‌ను కూడా గుర్తించి వైద్య సహాయం అందిస్తున్నామని, ఆయుష్మాన్ భారత్ కింద నమోదు చేసుకున్న వారికి రూ.5లక్షల ఉచిత ఆరోగ్య బీమా పథకం అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేపాక అరుంధతి, ఎంపీటీసీ నోముల మల్లేశ్, ఉపసర్పంచ్ కందుల నరేష్, అసిస్టెంట్ బ్రిజేంద్ర మిశ్రా, డాక్టర్ రాజేశం, టీపీఎన్‌సీడీ డాక్టర్ సుమన్ కల్యాణ్, డాక్టర్ తేజస్విని, స్వర్ణలత, ఇస్తారి, హెచ్‌ఈవో వెంకటేశ్వర్లు, స్వర్ణకుమారి, సిబ్బంది శౌరి, లక్ష్మీ, ప్రీతం, ఆశా కార్యకర్తలు, బ్యాంక్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోమ - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

రెండు లారీలు ఢీకొని డ్రైవర్ మృతి

దామరచర్ల, జనవరి 13: వేగంగా వెళ్తున్న లారీ అదుపు తప్పి డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతిచెందాడు. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున మండలంలోని వాడపల్లిలోని లారీ యార్డు వద్ద చోటుచేసుకుంది. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కర్ణాటక నుంచి గుంటూరు వైపునకు వేగంగా వెళ్తున్న లారీ లారీయార్డు వద్దకు చేరుకోగానే పక్క నుంచి వెళ్తున్న కారును స్వల్పంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పి డివైడర్‌ను దాటుకొని నెల్లూరు నుంచి హైదరాబాద్ వైపునకు వస్తున్న మరో లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కర్ణాటకలోని చిరుగూరికి చెందిన యజమాని అయిన లారీ డ్రైవర్ సుభాష్ గోర్కే(39) తీవ్రంగా గాయపడ్డాడు. లారీలో ఇరుక్కుపోయిన సుభాష్‌గోర్కెను అతికష్టం మీద బయటకు తీసి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అదేవిధంగా కర్ణాటకు చెందిన లారీ క్లీనర్ మహేష్‌కు తీవ్ర గాయాలు కాగా ఎదుట ఉన్న లారీ డ్రైవర్ పర్షపాకల రమేష్ గాయాలయ్యాయి. గాయపడిన ఇరువురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కారులోని ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. డ్రైవర్ సుభాష్‌గోర్కే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. బాధిత డ్రైవర్ మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


మృతుడు సుభాష్‌గోర్కే

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

భువనగిరిరూరల్, జనవరి 13: ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన ఉన్న రక్షణ దిమ్మెను ఢీకొని ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన భువనగిరి శివారులోని వెన్నెల కళాశాల వద్ద శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అనాజీపురానికి చెందిన ఎదునూరి వెంకటేష్ (19) శుక్రవారం రాత్రి 7గంటలకు హైదరాబాద్‌లోని తన స్నేహితుడి పుట్టినరోజు వేడుకల్లో వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. అయితే తెల్లవారుజామున 3.30 గంటల వరకు కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో మృతుడి తండ్రి కేశవులు ఫోన్ చేయగా తాను వస్తున్నానని సమాధానం ఇచ్చాడు. శనివారం ఉదయం వరకు ఇంటికి చేరుకోకపోవడంతో మరోసారి కేశవులు తన కుమారుడికి ఫోన్ చేశాడు. ఫోన్‌ను లిఫ్ట్ చేయలేదు. అనంతరం మరోమారు ఫోన్ చేయగా ఆ ఫోన్ శబ్దం విన్న ఓ వ్యక్తి ఫోన్‌ను లిఫ్ట్ చేశాడు. ఇక్కడ ఓ యువకుడు మృతి చెంది ఉన్నాడని తెలియజేయడంతో హుటాహుటిన ఆయన పోలీసులకు సమాచారం అందజేసి సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. వెంకటేష్ తండ్రి కేశవులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వెంకటేష్ ఐటీఐ పూర్తి చేసి ఇంటి వద్ద ఉంటూ, వ్యవసాయంలో తండ్రికి చేదోడువాదోడుగా ఉండేవాడు.


వెంకటేష్ మృతదేహం

అన్నను చంపిన తమ్ముడి అరెస్ట్

• ఇంటి స్థలం కోసం దాడి • చికిత్స పొందుతూ మృతి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 13: ఇంటి స్థలం కోసం అన్నపై తమ్ముడు దాడి చేయగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. హత్య కేసులో తమ్ముడితో పాటు అతనికి సహకరించిన మరో నిందితుడిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం సీఐ సత్యనారాయణ వెల్లడించారు. మండలంలోని అవంతీపురం గ్రామంలో పట్టేటి నాగయ్య (53) అనే వ్యక్తి తన తండ్రి నుంచి వారసత్వంగా సిద్ధించిన సుమారు ఆరు గుంటల ఇంటి స్థలంలో నివాసముంటున్నాడు. తాత, తండ్రి నుంచి వారసత్వంగా సిద్ధించిన ఆస్తిని పంచుకోనివ్వకుండా అడ్డుపడుతున్నాడని పట్టేటి శ్రీను అనే వ్యక్తి తన సొంత సోదరుడైన నాగయ్యపై కక్ష పెంచుకున్నాడు. తన అన్నను అడ్డు తొలగిస్తే ఆస్తి పంపకంతో పాటు ఇంటి స్థలాన్ని ఆక్రమించుకోవచ్చని ఆశపడ్డాడు. తన పథకంలో భాగంగా సొంత అన్న నాగయ్యను హత మార్చేందుకు అవంతీపురం గ్రామానికి చెందిన పాత నేరస్థుడు ఈర్ల మల్లేష్, త్రిపురారం మండలం అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన స్నేహితుడు సతీష్ అనే ఇద్దరికి కొంత డబ్బు ఇచ్చేందుకు సిద్ధపడ్డాడు. ప్రధాన నిందితుడు శ్రీను గతేడాది డిసెంబరు 27న తన సోదరుడు నాగయ్యపై పథకం ప్రకారం తన స్నేహితులతో కలిసి ఇనుపరాడ్డుతో దాడి చేశాడు. దీంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిన బాధితుడు నాగయ్య హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 2వ తేదీన మృతి చెందాడు. మృతుడి సోదరి ఉట్కూరి అరుణ ఫిర్యాదు మేరకు ఈ కేసులో నిందితులైన పట్టేటి శ్రీను, ఈర్ల మల్లేష్‌ను అరెస్టు చేయగా వారికి సహకరించిన సతీష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. పట్టుబడిన నిందితులిద్దరినీ అరెస్టు చేసి రూరల్ పోలీసులు శనివారం కోర్టులో హాజరుపరిచారు. హత్య కేసు మిస్టరీని ఛేదించడంతో కృషి చేసిన రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ నర్సింహులు, కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను డీఎస్పీ వెంకటగిరి అభినందించారు.



భార్య ఆత్మహత్య..? భర్త హత్య..?

- అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి
- ఆమె బంధువుల దాడి.. చనిపోయిన భర్త
- అచ్చంపేటలో దారుణం.. ఇరు కుటుంబాల్లో విషాదం



సింధు, నాగార్జున (ఫైల్)

అచ్చంపేట, జనవరి 13 : అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత చనిపోయింది. కుటుంబ కలహాలు, వరకట్నం, లైంగిక వేధింపుల ఆరోపణలు ఆమె మరణం చుట్టూ అలుముకున్నాయి. కట్టుకున్నోడి వల్లనే తమ బిడ్డ చనిపోయిందని ఆగ్రహించిన యువతి బంధువులు ఆమె భర్తపై దాడి చేశారు. దెబ్బల తీవ్రతనో.. మరే కారణమో తెలియదు కానీ.. అతడు చనిపోయాడు. దీంతో ఇరు కుటుంబాల్లో విషాదం నిండింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన సింధు(26)కు పట్టణంలోని శ్రీరాం(సరిరాం) ఆస్పత్రిలో పని చేస్తున్న ఖమ్మం జిల్లాకు చెందిన నాగార్జునతో పరిచయం ఏర్పడి, ప్రేమగా మారింది. మూడేళ్ల క్రితం వీరు హైదరాబాద్‌లోని ఆర్య సమాజ్‌లో పెళ్లి చేసుకున్నారు. కొంత కాలం అక్కడే ఉండి తర్వాత అచ్చంపేటకు వచ్చి శ్రీరాం ఆస్పత్రిలో పని చేస్తున్నారు. ఏడాది క్రితం దంపతుల మధ్య గొడవలు జరగడంతో సింధు.. బిజినేపల్లిలోని అమ్మమ్మ గారి ఇంటికి వెళ్లిపోయింది. నాగార్జున పోలీసులను ఆశ్రయించడంతో ఆమె తిరిగి వచ్చింది. ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోవడం, డబ్బు కోసం భర్త వేధింపుల నేపథ్యంలో ఇరువురి మధ్య మళ్లీ గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి సింధు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. కొన ఊపిరితో ఉన్న ఆమెకు భర్త నాగార్జున.. శ్రీరాం ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా సింధు చనిపోయింది. ఈ విషయాన్ని నాగార్జున.. సింధు కుటుంబ సభ్యులకు తెలిపాడు. దీంతో ఆమె బంధువులు ఒక వాహనంలో అంబులెన్స్ వద్దకు చేరుకున్నారు. నాగార్జునను తమ వాహనంలో ఎక్కించుకొని తీవ్రంగా దాడి చేశారు. దెబ్బల తీవ్రతనో.. మరే కారణమో తెలియదు గానీ.. నాగార్జున చనిపోయాడు. అతడిని కొట్టి చంపేశారని నాగార్జున తల్లి, చెల్లెలు ఆరోపిస్తున్నారు. కాగా, తమ కూతురిని చంపి, ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని సింధు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నాగార్జున, డాక్టర్ కృష్ణ, అతడి భార్య హైమావతి ఇదంతా చేశారని చెప్పారు. డాక్టర్ కృష్ణ తమ కూతురిని పలుమార్లు లైంగికంగా వేధించాడని తెలిపారు. నాగార్జున మృతిపై అతడి కుటుంబీకులు కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నీటి బకెట్‌లో పడి చిన్నారి మృతి

కొత్తూర్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఓ 16 నెలల చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు నీటి బకెట్‌లో పడి మృతిచెందింది. ఈ విషాదకర ఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూర్‌లో శనివారం జరిగింది. బిహార్‌కు చెందిన ధర్మేందర్ దంపతులు కొత్తూర్ నారాయణగూడ కాలనీలో నివాసం ఉంటున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్న ధర్మేందర్ శనివారం పనికి వెళ్లాడు. అతని భార్య ఇంటి పనుల్లో నిమగ్నమై ఉండగా పెద్ద కుమార్తె రుయా (16 నెలలు) ఆడుకుంటూ వెళ్లి బాత్‌రూంలోని నీటి బకెట్‌లో పడిపోయింది. నీటి బకెట్‌లో చిన్నారి మృతి చెంది కనిపించడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

అప్పులు తీర్చలేక యువ రైతు ఆత్మహత్య

ఖానాపూర్, జనవరి 13 : పత్తి పంట దిగుబడి రాకపోవడం, అప్పులు పెరిగిపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం చందునాయక్ తండాకు చెందిన గుగ్లావత్ శ్రీకాంత్ (26) రెండు ఎకరాల్లో పత్తి వేశాడు. ఈ సారి ఆశించినంత దిగుబడి రాలేదు. దీనికి తోడు తన అక్క పెళ్లి కోసం చేసిన రూ.3 లక్షల అప్పు ఎలా తీర్చాలో తెలియక నిత్యం మథన పడేవాడు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

బస్సు మంటల్లో మసైపోయి..

గద్వాల జిల్లా బీచుపల్లి వద్ద ప్రైవేటు బస్సు బోల్తా.. చెలరేగిన మంటలు.. మహిళ సజీవ దహనం



మంటల్లో పూర్తిగా కాలిపోయిన బస్సు, ఇన్‌సెట్లో... మాలతి(ఫైల్)

గద్వాల, గద్వాల క్రైం /ఎర్రవల్లి, నార్సింగ్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): బోల్తాపడ్డ ఆ బస్సుకు అంటుకున్న మంటలు పెద్దవి కాకమునుపే ప్రయాణికుల్లో కొందరు ఎలాగో అలా బయటపడ్డారు. చాలామందిని స్థానికులే రక్షించారు. ఒక్క మహిళ మాత్రం ఆ బస్సులోనే ఉండిపోయింది. రాకాసి మంటలు కోరలు చాస్తూ బస్సు అంతటా వ్యాపించాయి. ఆ మంటల్లో ఆమె కాలిబూడిదై పోయింది. ఈ హృదయవిదారక ఘటన గద్వాల జిల్లాలో జరిగింది. హైదరాబాద్ నుంచి చిత్తూరు వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు శనివారం తెల్లవారుజామున బీచుపల్లి-ఎర్రవల్లి మధ్య బోల్తా పడింది. ఆ వెంటనే బస్సు ముందు భాగంలో మంటలంటుకున్నాయి. మృతురాలిని ఏపీలోని చిత్తూరు జిల్లాకు చెందిన మాలతి (45)గా గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి 11 గంటలకు ఓ ప్రైవేటు బస్సు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి నుంచి చిత్తూరుకు బయలుదేరింది. బస్సుల్లో 42 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు ఉన్నారు. హైదరాబాద్ నుంచి జడ్చర్ల దాబా దాకా ఒక డ్రైవర్ బస్సు నడిపాడు. తర్వాత ఒంటి గంట సమయంలో స్టీరింగ్ రెండో డ్రైవర్ తీసుకున్నాడు. బీచుపల్లి దాటిన తర్వాత, పదవ బెటాలియన్ సమీపంలో తెల్లవారుజామున 2.30 గంటలకు బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు ప్రాణభయంతో కేకలు వేశారు. పక్కనే ఉన్న హార్వెస్టర్ గ్యారేజీ కార్మికులు, పెట్రోల్ బంక్ వర్కర్లు హుటాహుటిన స్పందించారు. బస్సు అద్దాలను పగులగొట్టి ప్రయాణికులను కాపాడారు. పోలీసులు కూడా సహాయక చర్యలు చేపట్టారు.ఆ వెంటనే బస్సులో మంటలు చెలరేగాయి. మంటల్లో మాలతి అనే ప్రయాణికురాలు చిక్కుకుపోయారు. ఆమె చెయ్యి బస్సు సీటు సందులో ఇరుక్కుపోవడంతో తప్పించుకునేందుకు వీల్లేకపోయినట్లు తెలుస్తోంది. కాపాడండి అంటూ ఆమె ఆర్తనాదాలు చేస్తున్నా, అప్పటికే మంటలు తీవ్రం కావడంతో ఎవరూ ఆమెను రక్షించే సాహసం చేయలేకపోయారు. అందరి కళ్ల ముందే ఆమె సజీవ దహనమయ్యారు. మాలతిది చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం, పుత్తమర్ల గ్రామం. ఆమె హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని రైస్ రీసెర్చ్ సెంటర్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. భర్త శ్రీనివాస్ కూడా హైదరాబాద్‌లోనే వ్యాపారం చేస్తుండటంతో ఆ కుటుంబం నగరంలోని లంగర్‌హౌజ్‌లో ఉంటోంది. భర్త శ్రీనివాస్ తల్లి అనారోగ్యానికి గురవ్వడంతో రెండ్రోజుల క్రితం ఆమె చిత్తూరుకు వెళ్లిపోయారు. మాలతి కూడా శుక్రవారం రాత్రి బస్సులో సొంతూరుకు ప్రయాణమయ్యారు. తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఘటన జరగ్గా, ఉదయం ఏడు గంటల దాకా మాలతి మృతదేహం కాలుతూనే ఉంది.. తన కళ్ల ముందే మాలతి మంటల్లో సజీవదహనమైందని గద్వాల వాస్తవ్యుడు కలీం అనే ప్రత్యక్ష సాక్షి చెప్పారు. హైదరాబాద్ నుంచి ఊరికి వెళుతుండగా బస్సుకు మంటలంటుకోవడాన్ని గమనించి అక్కడికి వెళ్లాలని ఆయన చెప్పారు. కాగా డ్రైవర్ నిద్రమత్తే బస్సు ప్రమాదానికి కారణం అని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. 36 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఆరుగురు ప్రయాణికులు, ఒక డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలంలోనే మాలతి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడు ఘటనాస్థలికి వెళ్లారు.

గతంలోనూ ఇదే తరహా ఘటనలు

ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలో గతంలోనూ ఇలాంటి ప్రమాదాలు జరిగాయి. 2002 సెప్టెంబరు 5న గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం కోదండాపురం వద్ద హైదరాబాద్ నుంచి కడప జిల్లా రాయచోటికి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ బస్సులో ప్రయాణిస్తున్న 31 మందిలో 13 మంది చనిపోయారు. మరో 18 మందికి తీవ్రగాయాలయ్యాయి. 2013 అక్టోబరు 30న బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న జబ్బార్ ట్రావెల్స్‌కు చెందిన వాల్వో బస్సు కొత్తకోట మండలం పాలెం వద్ద కల్వర్టుకు ఢీకొని రాసుకపోవడంతో మంటలు చెలరేగి బస్సుకు మంటలంటుకున్నాయి.. ఈ ఘోర దుర్ఘటనలో 45 మంది సజీవదహనం అయ్యారు.

గుంతలోకి 3 వాహనాలు.. తల్లి, కొడుకు దుర్మరణం!

- ముందు వెళుతున్న ఆటోను ఢీకొట్టిన కారు
- అదుపుతప్పి ముందు వెళుతున్న బైక్‌ను ఢీకొన్న ఆటో
- 3 వాహనాలూ గుంతలోకి.. కారులోని తల్లి, కుమారుడి మృతి

శంషాబాద్, జనవరి 13 (ఆంధ్రజ్యోతి): ఒక వాహనం అదుపు తప్పడం.. ఆ వాహనంతో పాటు మరో రెండు వాహనాలను ప్రమాదం బారిన పడేసింది! మూడు వాహనాలూ రోడ్డు పక్కన ఓ గుంతలో పడ్డాయి. ప్రమాదానికి గురైనవి కారు, ఆటో, బైక్! ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న తల్లి, కొడుకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు, బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఘాంసిమియాగూడ వద్ద ఈ ప్రమాదం సంభవించింది. శంషాబాద్ రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. కాప్రా మునిసిపాలిటీ శ్రీరాంనగర్‌కు చెందిన బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ సైంటిఫిక్ ఆఫీసర్ మెరువ ఆదిశేషారెడ్డి(57), తల్లి రాములమ్మ(88)తో కలసి కారులో హైదరాబాద్ నుంచి నంద్యాలకు వెళుతున్నారు. ఘాంసిమియాగూడ వద్దకు రాగానే కారు అదుపుతప్పి ముందు వెళుతున్న ఆటోను ఢీకొట్టింది. ఫలితంగా ఆటో అదుపుతప్పి దాని ముందు వెళుతున్న బైక్‌ను ఢీకొంది. ఫలితంగా మూడు వాహనాలు ఒకదాని వెంట మరొకటి హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం నిర్మించిన కల్వర్టులో బోల్తాపడ్డాయి. ప్రమాదంలో కారులో ఉన్న ఆదిశేషారెడ్డి, రాములమ్మ అక్కడికక్కడే మృతిచెందారు. బైక్‌పై ఉన్న గొల్ల అంజనేయులు, వెనుక కూర్చున్న పద్నాలుగేళ్ల బాలిక, ఆటోడ్రైవర్ రాయన్నగూడ సిద్ధయ్య గాయపడ్డారు. ఆటోలో ఉన్న మరో ఇద్దరు రోడ్డుపక్కనే పడిపోగా వారికి ఎలాంటి గాయాలు కాలేదు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని తల్లీకుమారుల మృతదేహాలను కల్వర్టు నీటిలో నుంచి బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

పండుగ సరుకుల కోసం వచ్చి..

పరలోకాలకు!

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చేర్యాల, జనవరి 13: సంక్రాంతి పండుగకు సరుకులు కొనేందుకు బయటికి వచ్చిన మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. కాటర్‌పిల్లర్ మెషీన్ ఆపరేటర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం దొమ్మాట గ్రామానికి చెందిన చల్లా లక్ష్మి(39) శనివారం చేర్యాలకు పండుగ కోసం సరుకులు కొనేందుకు వచ్చింది. తర్వాత ఇంటికి వెళ్లేందుకు చూస్తుండగా తమ ఇంటి సమీపంలోని బంధువు కనకారెడ్డి కలిసి టీవీఎస్ ఎక్స్‌ఎల్‌పై దొమ్మాటకు వెళ్తూ ఎక్కించుకున్నాడు. ఇటు జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పట్టణ శివారులో కల్వర్టు నిర్మాణం జరుగుతోంది. అక్కడ చెవులకు ఇయర్ ఫోన్స్ పెట్టుకొని కాటర్ పిల్లర్ మెషీన్‌తో ఆపరేటర్ నిర్లక్ష్యంగా కంకర మిశ్రమాన్ని చదును చేస్తూ వెనక వైపునకు తోలుతున్నాడు. ఇంతలో వెనక నుంచి వస్తున్న కనకారెడ్డి బండి అదుపు తప్పడంతో ఇద్దరూ కిందపడిపోయారు. అది గమనించని ఆపరేటర్ మెషీన్‌ను లక్ష్మి పైనుంచి తీయడంతో ఆమె మృతి చెందింది. కనకారెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. కాగా, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని మృతురాలి కుటుంబీకులు, బంధువులు చేర్యాల పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. జనగామ-సిద్దిపేట రహదారిపై బైఠాయించారు.

పతంగి ఎగురవేస్తుండగా

విద్యుత్తు షాక్

- అత్తాపూర్‌లో 11 ఏళ్ల బాలుడి దుర్మరణం
- రైలు పట్టాలపై పడిన గాలి పటం
- నవాంద్గి స్టేషన్‌లో రైలు ఢీకొని బాలుడి మృతి

రాజేంద్రనగర్/బషీరాబాద్, జనవరి 13(ఆంధ్రజ్యోతి): భవనంపై ఉన్న ఏసీ కాపర్ పైప్‌లైన్‌ను విద్యుత్ ప్రసారం జరిగి.. కరెంటు షాక్‌తో ఓ బాలుడు చనిపోయాడు. రాజేంద్రనగర్‌లో ఈ ఘోరం జరిగింది. అత్తాపూర్ రాంబాగ్ మల్లయ్య టవర్స్ సమీపంలో మహారాష్ట్రకు చెందిన అభిషేక్ కుటుంబం ఉంటోంది. అభిషేక్ సోదరుడు మూడేళ్ల క్రితం చనిపోయాడు. అభిషేక్ వదిన చాలారోజుల క్రితం ఎటో వెళ్లిపోయింది. దీంతో వారి కుమారుడు తనిష్క్(11) పెదనాన్న అభిషేక్ వద్దే ఉంటున్నాడు. సంక్రాంతి సందర్భంగా అభిషేక్ కుమారుడు మోహిత్ పతంగి ఎగురవేసేందుకు మల్లయ్య టవర్స్ ముందు ఉన్న లక్ష్మీవాణి టవర్స్ పైకి వెళ్లాడు. అతడితో తనిష్క్ కూడా వెళ్లాడు. లక్ష్మీవాణి అపార్ట్‌మెంట్స్ పెంట్‌హౌస్‌పై ఇద్దరూ పతంగి ఎగురవేస్తుండగా అక్కడ ఏసీ ఔట్‌పుట్ కాపర్ పైప్‌లైన్‌కు తనిష్క్ తగిలాడు. దానికి అప్పటికే విద్యుత్తు ప్రసారం జరగడంతో షాక్‌తో చనిపోయాడు. గాలిపటం కోసం పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని బాలుడు చనిపోయాడు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నవాంద్గి రైల్వేస్టేషన్ సమీపంలో శనివారం ఈ ప్రమాదం జరిగింది. బషీరాబాద్ మైనారిటీ కాలనీకి చెందిన అస్లామ్ కుమారుడు అబుజార్(9) గాలి పటం ఎగరేస్తున్నాడు. అది తెగి ఇంటి సమీపంలోనే ఉన్న రైలు పట్టాలపై పడటంతో పతంగి తీసుకునేందుకు బాలుడు పరుగు తీశాడు. అప్పటికే స్టేషన్‌లో గూడ్స్ రైలు ఆగి ఉండటంతో దాని కింది నుంచి దూరి అటువైపు వెళ్తుండగా మరో ట్రాక్‌పై వస్తున్న రైలు ఢీకొట్టింది.

గాలిపటమా పదపద

- శతాబ్దాలుగా అలరిస్తున్న పతంగులు
- పర్యావరణానికి ప్రమాదకరంగా చైనా మాంజాలు
- చిన్నారుల నుంచి యువకుల వరకు గాలిపటాల ఎగురవేతపై మక్కువ
- 2017లో హరిత ట్రిబ్యునల్ నిషేధించినా అమలు కాని వైనం
- వన్య ప్రాణుల రక్షణకు అటవీ శాఖ టోల్‌ఫ్రీ నెంబరు 18004255364





భువనగిరి టౌన్, జనవరి 13: 'పదపదవే వయ్యారి గాలిపటమా..' అంటాడు ఓ సినీ కవి. 'చిలుకా పదపద..మైనా పదపద.. గాలిపటమా పదపద..' అంటాడు మరో సినీ కవి. గాలిపటాన్ని తెలంగాణ యాసలో పతంగి అని పిలుస్తుంటారు. గాలిపటాలను ఎగురవేయడానికి చిన్నారులే కాదు యువకులు కూడా ఎక్కువ ఆసక్తి చూపుతారు. 'అరేయ్ గాలొస్తుంది, పతంగికి కర్జాలు కట్టు.. పైకెగిరేయి.. పిలాయించు.. అరే పేంచి పడ్డదిరా.. డీలా ఇడువు.. మన మాంజా బాగుందారా.. అఫా..' అనే మరెన్నో జోష్‌ను నింపే మాటలు, అరుపులతో బంగ్లాలపై, మైదానాల్లో యువత హల్‌చల్ చేస్తుండటం సంక్రాంతి పండగ ప్రత్యేకత. అంతే గాక కులమతాలు, లింగ, వయో భేదంతో నిమిత్తం లేకుండా అందరిని మురిపించే పతంగులకు, మాంజాకు ఘనమైన చరిత్ర ఉన్నది. గాలి పటంగా పేర్కొనే పతంగి తయారికి ఓ మూల సూత్రం ఉండటం విశేషం. గాలి పటం పై భాగంలో తక్కువ వత్తిడి, కింది భాగంలో ఎక్కువ వత్తిడి, పతంగి కదలడానికి గాలిని లిఫ్టుగా, పతంగిని నియంత్రించడానికి దారం, పతంగి ఎగరడానికి అవసరమైన గాలి గమనాన్ని తోక భాగం తెలియ జేస్తుంది. ఈ మూల సూత్రం ఆధారంగానే చతురస్రాకరంలో వివిధ డిజైన్‌లలో పతంగులను తయారు చేయడం, ఎగురవేయడం వేల సంవత్సరాల క్రితమే ప్రారంభించారు.నేడు వివిధ ఆకృతులలో గాలి పటాలను రూపొందిస్తున్నప్పటికి మూల సూత్రం మాత్రం అదే.

వేల సంవత్సరాల చరిత్ర

పతంగులకు వేల సంవత్సరాల చరిత్ర ఉన్నది. దూరాలను కొలవడానికి, గాలి గమనాన్ని తెలుసుకోవడానికి, సైనిక కార్యకలాపాలలో సూచిక తదితర అవసరాల కోసం పూర్వ కాలంలో చేపట్టిన పరిశోధనల ఫలితమే పతంగి రూపం. మూడో శతాబ్దంలోనే ఇండోనేషియాలో పతంగుల ఆనవాల్లు ఉన్నట్టు అలనాటి చిత్ర కళలు పేర్కొంటుండగా, చైనాయే పతంగులకు పుట్టినిల్లు అని చరిత్రకారులు అంటుంటారు. అయితే మన దేశంలోని అతి పురాతన ఆలయాలలో పతంగులను ఎగుర వేస్తున్న శిల్ప సంపద చెక్కి ఉండటం విశేషం. ఏది ఏమైనా అమెరికా, పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలలో వేర్వేరు సందర్భాల్లో ఎగుర వేస్తుంటారు. మన దేశంలో మాత్రం సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే మకర సంక్రాంతి రోజున పతంగులను ఎగుర వేయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ సీజన్‌లో గాలి గమనం స్థిరంగా ఉండటం మూలంగా పతంగులు ఎగురడానికి అనువుగా ఉంటుంది. అయితే కొన్ని రాష్ట్రాలలో వేర్వేరు సందర్భాలలో కూడ పతంగులను ఎగుర వేస్తుంటారు. మకర రాశిలో ఎక్కువ సేపు ఎండలో గడపడం, శారీరక కదలికలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆయుర్వేద శాస్త్రం పేర్కొనడంతో భారతదేశంలో పతంగులను ఎగుర వేయడం పూర్వ కాలం నుంచే ప్రారంభమైనదని నానుడి. కాగా 2012లో అప్పటి గుజరాత్ ముఖ్య మంత్రి, నేటి ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన కైట్ ఫెస్టివల్‌లో నేటికీ ప్రపంచంలోని ఔత్సాహికులు పాల్గొంటుంటారు. ఆరేళ్ల క్రితం యాదగిరిగుట్టపై నిర్వహించిన కైట్ ఫెస్టివల్ నేటికి ఈ ప్రాంత ప్రజలకు మధుర జ్ఞాపకాలను పంచుతున్నది. ఆకాశంలో అత్యంత ఎత్తులో అతి వేగంగా ఎగిరే కైట్ అనే పక్షి పేరుతో పతంగులను ప్రపంచ వ్యాప్తంగా కైట్‌గా పేర్కొనడం స్థిర పడింది.

చేటుగా మారిన చైనా మాంజా...

పతంగులు, మాంజాల ఉత్పత్తిల చైనాదే అగ్ర భాగం. అయితే చైనా ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరి గతంతో పోలిస్తే చైనా పతంగుల విక్రయాలు ఘననీయంగా తగ్గా యి. అయితే నేటికి చైనా మాంజాల హవా మా త్రం కొనసాగుతోంది. చైనా మాంజాలు పదనుగా ఉండి ఎదుటి పతంగులను అపా చేయడానికి అనువుగా ఉంటాయని పేర్కొంటూ చైనా మాంజాలను కొనడానికి పతంగి ప్రేమికులు మక్కువ చూపుతుంటారు. చైనా మాంజా తయారీలో సా ధారణ దారం బదలుగా టాంగూస్, సింథటిక్ దారాలు వినియోగించడం, మితిమీరిన సీసం, హా ని చేసే రసాయనాలతో తయారీ చేస్తున్న చైనా మాంజాలు ప్రమాదాలకు కారణమౌతున్నాయి. ప్రమాదవశాత్తు మెడకు చిక్కుకొని పలువురు ప్రా ణాలు పోగొట్టుకోగా పక్షులు కూడా మృత్యువాత పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు జాతీయ హరిత ట్రిబ్యునల్ 2017లో చైనా మాంజాల దిగుమతి, అక్రమ రవాణా, విక్రయా లు, వినియోగం, అదే ఫార్ములాతో స్థానికంగా తయారీని నిషేధించింది. కానీ అమలులో మాత్రం ప్రభుత్వాలతో పాటు అధికారులు నిర్లిప్తత చూపుతున్నారు. చైనా మాంజాలతో మూగ జీవాలకు, వన్య ప్రాణులకు ప్రమాదం పొంచివున్నదని అటవీ శాఖ హెచ్చరిస్తున్నది. గాలి పటం మాంజాలో చిక్కుకున్న పక్షులను కాపాడేందుకు టోల్ ఫ్రీ నెంబరు 18004255364 లేదా 040-23231440 కు సమాచారం ఇవ్వాలని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

సంప్రదాయ మాంజా తయారీలో దిట్ట బాలరాజు

చైనా మాంజాలకు పోటీగా సంప్రదాయ మాంజాలను తయారు చేయడంలో భువనగిరికి చెందిన బాద బాలరాజు ప్రసిద్ధిగాంచారు. తన గురువైన వస్తాద్ నర్సింగ్‌రావు వద్ద నేర్చుకున్న మెలుకువలతో పర్యావరణ హితంగా, ప్రమాదాల రహిత మాంజాలను గత పుష్కర కాలంగా తయారు చేస్తున్నాడు. సంక్రాంతికి నెల రోజుల ముందు నుంచే కుటుంబ సభ్యుల సాయంతో వివిధ రంగులలో సంప్రదాయ మాంజాను తయారు చేస్తాడు. ముందస్తు ఆర్డర్లు కూడా స్వీకరిస్తాడు. వృత్తి రీత్యా ఎలక్ట్రీషియన్, మత్స్యకార్మికుడైన బాల్‌రాజ్ తయారు చేసే సంప్రదాయ మాంజాలకు స్థానికంగా భారీ డిమాండ్ ఉండటం విశేషం.

పతంగుల దుకాణాలపై ఫారెస్ట్ అధికారుల దాడులు

నల్లగొండటౌన్, జనవరి 13: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫారెస్ట్ రేంజ్ అధికారులు శనివారం జిల్లా కేంద్రంలోని పలు పతంగుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా మాంజా, నైలాన్‌దారులను విక్రయించడాన్ని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. మొదటి తప్పుగా భావిస్తూ నిర్వాహకులను మందలించి వదిలేశారు. తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ వి.శేఖర్‌రెడ్డి, ఎఫ్ఎస్ఓ సుహాన్, బీట్ ఆఫీసర్లు రజిత, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



పతంగి దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న ఫారెస్ట్ అధికారులు

పిండి వంటలకు గిరాకీ

- తయారీదారులకు డిమాండ్
- సంక్రాంతి పండుగ వేళ బారులుతీరుతున్న ప్రజలు



సూర్యాపేటటౌన్, జనవరి 13: సంక్రాంతి పండుగ వేళ ప్రతి ఒక్కరూ పిండి వంటకాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. గంటల తరబడి పొయి వద్ద కూర్చుని పిండి వంటలు చేసే పరిస్థితిలో ప్రస్తుతం ప్రజలు కనిపించడంలేదు. దీంతో తయారు చేసి విక్రయానికి సిద్ధంగా ఉన్న పిండి వంటకాలకు గిరాకీ బాగా పెరిగింది. సమాజంలో రోజురోజుకు వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజల జీవన విధానంలో కూడా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గతంలో పండుగలంటే కొన్నిరోజుల ముందు నుంచే సందడి నెలకొనేది. రానురాను మారిన యాంత్రిక జీవనంలో పండుగలను ఆ రోజు మాత్రమే జరుపుకునేందుకు ప్రజలు సమయం కేటాయిస్తున్నారు. గతంలో పండుగలు, శుభకార్యాలకు పిండి వంటకాలను బంధువులు, ఇరుగుపొరుగు, స్నేహితులతో కలిసి మహిళలు ఇళ్లలోనే కాలక్షేపం చేస్తూ తయారు చేసేవారు. ప్రస్తుతం మహిళలు కూడా ఉద్యోగ, రాజకీయ, వ్యాపార బాధ్యతల్లో పాలు పంచుకుంటున్నారు. కాలంతో పాటు జీవన విధానంలో వస్తున్న మార్పులతో తీరిక లేక పిండి వంటకాలను ఇళ్ల వద్ద చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో పట్టణాల్లో పిండి వంటకాలను దుకాణాల వారి వద్ద తయారు చేయించుకుంటున్నారు.

వివిధ రకాల్లో

పిండి వంటకాలు తయారీ కేంద్రాల్లో వివిధ రకాల పిండి వంటకాలను తయారు చేస్తున్నారు. వాటిలో ఎక్కువగా అరిసెలు, చెకోడి, గారెపు అప్పలు, సన్న, పెద్ద పూసలు, ఆకుపకోడి, లడ్డూలు, పల్లీపట్టితో పాటు ఇంకా మరికొన్ని రకాల పిండి వంటలను తయారు చేసి ఇస్తున్నారు.


సరుకులిచ్చినా..

పిండి వంటకాల తయారీకి రకాన్ని బట్టి కిలోకు లడ్డూ, అరిసెలకు రూ.200, బూందీ, చెకోడి, పూసబిల్లలకు రూ.90, మిఠాయికి రూ.110, సన్నపూస, దొడ్డుపూస, ఆకుపకోడి, కంకణాల పూస రూ.60వరకు తీసుకుంటున్నారు. డబ్బులు ఎక్కువైనా తయారీ కేంద్రాల్లో చేయించేందుకు మహిళలు మొగ్గు చూపుతున్నారు. అయితే కొంతమంది పిండి వంటలకు సంబంధించిన వస్తువులను ఇవ్వకుండానే అప్పటికే తయారుచేసిన పిండివంటలను కొనుగోలు చేస్తున్నారు. బోందికి, సన్నపూసకు కిలో కు రూ.200 అదేవిధంగా గరిజెలకు కిలోకు రూ. 300 దాకా ఉన్నాయి.

ఉపాధి కల్పిస్తున్న వంటల తయారీ..

సూర్యాపేటలో సుమారు 40 పిండి వంటకాల తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కొక్క తయారీ కేంద్రంలో ముగ్గురు నుంచి ఐదుగురు తయారీ పనిలో పాలుపంచుకున్నారు. దీంతో వారికి వచ్చిన విద్యతోనే ఉపాధి పొందుతున్నారు. సాధారణ రోజుల్లో రోజుకు రూ.1000వరకు సంపాదిస్తున్నారు.

పిండి వంటలతోనే ఉపాధి



పిండి వంటల తయారీతోనే ఉపాధి పొందుతున్నాం. సంవత్సరం మొత్తం కాలం పాటు పిండి వంటకాలు తయారు చేస్తూ జీవనం గడుపుతున్నాం. ప్రత్యేక పండుగ రోజుల్లో మాత్రం గిరాకీ రెట్టింపు సంఖ్యలో ఉంటుంది. కుటుంబ సభ్యులంతా పిండి వంటలు తయారు చేయడంలో నిమగ్నమవుతాం. గత 32ఏళ్లుగా పిండి వంటలు తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాం. ప్రభుత్వం పిండి కలిపే మిషన్, పిండిగిర్ని కొనుగోలుకు రుణ సౌకర్యం కల్పించి ఆదుకోవాలి.

\- శ్రీరాముల ఉపేందర్, తయారీదారుడు

సమయం ఆదా అవుతుంది

పిండి వంటకాలను తయారు చేయాలంటే ఎంతో సమయం పడుతుంది. తయారీ కేంద్రాల్లో చేయించడం వలన సమ యం ఆదా అవుతోంది. ఇంటి దగ్గర ఒక్కరే పిండి వంటలు చేయడం చాలా కష్టం. పిండి వంటకాలు తయారు చేయాలంటే కొంతమంది మహిళలు అవసరం ఏర్పడింది. ప్రస్తుతం అందరూ తీరిక లేకుండా ఉంటున్నారు.

\- కలకోట్ల సరోజన, సూర్యాపేట

రెడీమేడ్‌గా పిండి వంటకాలు

నోరూరించే పిండి వంటకాలంటే ఎవరికైనా ఇష్టమే. జీవన విధానంలో ఇటీవల పిండి వంటకాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పండుగలు, శుభకార్యాలు, సెలవు దినాలలో ప్రజలు పిండి వంటకాలను ఎక్కువగా తీసుకుంటారు. అంతేకాక పిల్లలకు అల్పాహారం స్థానంలో పిండి వంటలను కూడా స్నాక్స్ రూపంలో అందిస్తున్నారు. అయితే ఇటీవల పట్టణాల్లో నివసించే వారు ఇళ్లలో పిండి వంటకాలు చేయడం తగ్గిపోయింది. దీంతో పట్టణాలలో పిండి వంటకాలు తయారు చేసే కేంద్రాలు ఏర్పడ్డాయి. సూర్యాపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, తాళ్లగడ్డ, 60అడుగుల రోడ్డు, బాలాజీనగర్, కుడకుడ రోడ్డు ప్రాంతాల్లో సుమారు 40 రెడీమేడ్ పిండి వంటకాలు తయారు చేసే కేంద్రాలు ఉన్నాయి. గతంలో ఇళ్లలో స్టౌవ్‌లు, కట్టెల పొయ్యిలపై చేసే వారంతా ప్రస్తుతం తయారు కేంద్రాల్లో తయారు చేసిన వాటిని కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. పిండి వంటకాల తయారీలో అవసరమయ్యే సరుకులను తయారుదారులు సమపాళ్లలో కలపడం ద్వారా రుచిగా ఉంటున్నాయి. అదేవిధంగా సమయం కూడా ఆదా అవుతోంది. ఏడాది పొడవునా తయారీ కేంద్రాలలో నిత్యం వివిధ రకాల పిండి వంటకాలను తయారు చేయిస్తున్నారు. పండుగల సందర్భాల్లో రాత్రింబవళ్లు తీరిక లేకుండా తయారీదారులు వంట పనిలో నిమగ్నమవుతున్నారు. ప్రజలు కూడా తయారీ కేంద్రాల వద్ద పెద్దఎత్తున ఉంటున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం.. శారీరక దృఢత్వం

యాదగిరిగుట్ట రూరల్, జనవరి 13: క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడతాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం మండలంలోని కాచారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు గ్రామీణ ప్రాంత యువకుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి క్రీడలు అవసరమని అన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని, దాంతో తల్లిదండ్రులకు, గ్రామస్థులకు, దేశానికి పేరు, ప్రతిష్ఠలు చేకూరుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్, ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రాంరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు యాకూబ్, యుగేందర్‌రెడ్డి, పీఈటీ లక్ష్మణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

ఆలేరు రూరల్/అడ్డగూడూరు: సంస్కృతి సంప్రదాయాలను ప్రతీ ఒక్కరు కాపాడుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ.శ్యాంసుందర్‌రావు అన్నారు. ఆలేరులోని రామకృష్ణా విద్యాలయంలో పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలిగినప్పుడే గ్రామీణ వికాసం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కస్తూరి మాధురి, బండి రాజుల శంకర్, దాసరి మల్లేశం, రవీందర్, ధనుంజయ్య, జహంగీర్, లక్ష్మీరాణి, అశోక్, రామకృష్ణ ఉన్నారు. అడ్డగూడూరు మండలంలోని గట్టుసింగారం గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీల విజేతలకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ.శ్యాంసుందర్ రావు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి కబడ్డీ విజేత నూతన కల్లు జట్టుకు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ కూరకుల వెంకన్న, మండల అధ్యక్షుడు కడియం సోమన్న, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు మద్ది నరేందర్, సైదులు ఉన్నారు.



కాచారం గ్రామంలో క్రికెట్ ఆడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

పహిల్వాన్‌పురంలో ముగ్గుల పోటీలు

వలిగొండ: మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామంలో సంక్రాంతి సంబురాలను పురస్కరించుకొని ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి విజేత బండారు మనీషాకు రూ.2016, ద్వితీయ బహుమతి శ్యామల జ్యోతికి రూ.1516, తృతీయ బహుమతి రూ.1016 అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు కన్సోలేషన్ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

పండుగ సంప్రదాయాలను కాపాడాలి

భువనగిరి టౌన్: పండుగ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మహిళా పారిశ్రామిక వేత్త కుంభం కీర్తిరెడ్డి అన్నారు. శనివారం భువనగిరి ఇందిరానగర్‌లో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో వారు మాట్లాడి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, ఈరపాక నర్సింహ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి అవేజ్ చిస్తి, నాయకులు దర్గాయి హరిప్రసాద్, చల్లగురుగుల రఘుబాబు కొల్లూరు రాజు, పిట్టల బాల్‌రాజ్, ఎండి మజహర్ తదితరులు పాల్గొన్నారు. క్రిస్టల్ టౌన్‌షిప్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఐసీడీఎస్ సీడీపీ శైలజ బహుమతులు అందజేసి అభినందించారు. అలాగే పలు ప్రాంతాల్లో ముగ్గుల పోటీలు కొనసాగాయి.



అడ్డగూడూరులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు



భువనగిరిలో బహుమతులు అందజేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, పారిశ్రామిక వేత్త కీర్తిరెడ్డి



వలిగొండ: పహిల్వాన్‌పురంలో ముగ్గులను పరిశీలిస్తున్న ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు

అపరిశుభ్రంగా మినీ ట్యాంకులు



ఇందిరానగర్, రాంనగర్‌లో పాకురుపట్టిన మినీ ట్యాంకులు

భువనగిరి టౌన్, జనవరి 11: ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు భువనగిరి మునిసిపాలిటీ పట్టణంలోని పలు ప్రాంతాల్లో మినీ ట్యాంకులను నిర్మించింది. రక్షిత జలాలు సరఫరా కాని ప్రాంతాలు, నల్లా కనెక్షన్లు లేని కుటుంబాలకు నీటిని అందించేందుకు నిర్మిచిన ట్యాంకులు అధికారుల నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. సిబ్బంది ట్యాంకులను శుభ్రం చేయడాన్ని మరచిపోవడంతో వెలుపలి భాగమంతా నాచుతో నిండిపోయింది. అయినప్పటికీ విధి లేని పరిస్థితుల్లో పలువురు ఆ ట్యాంకుల ద్వారానే నీటి అవసరాలను తీర్చుకుంటున్నారు. ట్యాంక్ వెలుపలే ఇలా ఉండగా, ట్యాంకు లోపలి భాగం ఎలా ఉందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ మునిసిపల్ సిబ్బందిలో కనీస స్పందన కరువవడం గమనార్హం. ఈ మేరకు ట్యాంకులను శుభ్రం చేయాలని పలు సార్లు ఫిర్యాదులు, వినతులు చేసినప్పటికీ మునిసిపల్ కార్యాలయం స్పందించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. అపరిశుభ్రంగా ఉన్న వాటర్ ట్యాంక్‌ల నీటిని వినియోగిస్తే సంబంధిత ప్రజల ఆరోగ్యాలకు ముంపు పొంచి ఉన్నది. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ ట్యాంకుల నీటితో ఆరోగ్యానికి ముప్పు



నిరంతరం శుభ్రంగా ఉండాల్సిన మంచినీటి ట్యాంక్‌లు అపరిశుభ్రంగా మారా యి. ట్యాంకుల శుభ్రతను మునిసిపల్ సిబ్బంది విస్మరించారు. ట్యాంకుల వెలుపల లోపల పాకురు పేరుకుపోయింది. ఫలితంగా ట్యాంకుల ద్వారా అపరిశుభ్ర నీరు వస్తోంది. ఆ నీటిని వినియోగించుకుంటే ఆరోగ్యానికి ముప్పుగా మారనుంది. మునిసిపల్ అధికారులు ట్యాంకుల శుభ్రతపై శ్రద్ధ చూపాలి.

-బుచ్చాల సురేందర్, ఇందిరానగర్, భువనగిరి

ట్యాంకులను శుభ్రం చేయిస్తాం



మంచినీటి ట్యాంక్‌లన్నింటినీ క్రమం తప్పకుండా శుభ్రం చేస్తుంటాం. ప్రధాన ట్యాంకులతో పాటు మినీ ట్యాంకులనూ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందికి సూచిస్తున్నాం. ట్యాంకుల అపరిశుభ్రతకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటాం. ఇందిరానగర్‌లోని మినీ ట్యాంకును తొలగించి నూతన ట్యాంకును నిర్మించాలని గతంలోనే ప్రతిపాదించాం. ఆ లోపే అ సెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. త్వరలోనే నూతన ట్యాంక్‌ను నిర్మిస్తాం. పట్టణంలోని అన్ని మినీ ట్యాంకుల శుభ్రతకు స్పెషల్ డ్రైవ్ చేపడతాం.

-బి.నాగిరెడ్డి, మునిసిపల్ కమిషనర్, భువనగిరి

సోమేశ్వరుడి దర్శనం ఆనందదాయకం



శివపూజలో పాల్గొన్న కర్నాటక మాజీ మంత్రి రేవన్న

ఆలేరు రూరల్, జనవరి 13: ఎంతో ప్రసిద్ధి చెందిన కొలనుపాకలోని సోమేశ్వరాలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని కర్నాటక రాష్ట్ర మాజీ మంత్రి రేవన్న అన్నారు. శనివారం మండలంలోని కొలనుపాకలో గల సోమేశ్వరాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వనాలతో పాటు హారతిని, తీర్థ ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాంద్రాజు వెంకటేశ్వర్‌రాజు ఉన్నారు.

బెల్టు షాపులపై పోలీసుల దాడులు

సంస్థాన్ నారాయణపురం, జనవరి 13: సంస్థాన్‌నారాయణపురం మండలంలోని లచ్చమ్మగూడెం, పుట్టపాక, సర్వేలు, శేరిగూడెంగ్రామాలలో బెల్ట్ షాపులపై శనివారం ఎస్ఐ రాఘవేంద్రగౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర దాడులు నిర్వహించారు. కిరాణా దుకాణాలు, కూల్‌డ్రింక్ షాపుల్లో తనిఖీలు చేశారు. షాపుల్లో మద్యం అమ్ముతున్నారా అన్న విషయంపై ఆరా తీశారు. ఎవరూ బెల్టు షాపులు నడపవద్దని ఎస్ఐ కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బెల్ట్‌షాప్‌లు నిర్వహిస్తే వారి ఇళ్లను కూడా సీజ్ చేస్తామని తెలిపారు.వైన్‌షాప్ యజమానులు కూడా బెల్ట్‌షాప్‌లకు మద్యం విక్రయిస్తే లైసెన్స్ హోల్డర్‌పైన కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

పాడిగేదెలు చోరీ

గుండాల, జనవరి 13: మండలంలోని తుర్కలషాపురం, గుండాల గ్రామాల్లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాడిగేదెలు దొంగిలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కలషాపురం గ్రామానికి చెందిన జ్యోతిరాజు వ్యవసాయ బావి వద్ద పాడిగేదె, దూడను, అదే రోజు రాత్రి గుండాల మండల కేంద్రంలోని మాదరబోయిన అంజయ్య వ్యవసాయ బావి వద్ద పాడిగేదెను దొంగిలించారు. శుక్రవారం, శనివారం వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాకన్న తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

వలిగొండ, జనవరి 13: ప్రమాదానికి గురైన అప్పారెడ్డిపల్లికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కొల్లూరి రాంచంద్రాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన రాంచంద్రాన్ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ భవన నిర్మాణ పనుల నిమిత్తం వెళ్లి ప్రమాద బారిన పడ్డ రాంచంద్రానికి బీమా కింద రూ.2లక్షలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

ఇంద్రియాలలో ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరం



శ్రమదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 13 : ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిక్షణా శిబిరంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, యూనిట్ 2 ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామం కమలానగర్‌లో, సంకెళ్ల మైసమ్మ దేవాలయం, ఆవరణను, పరిసరాలను, వీధులను వలంటీర్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచు దొడ్డి అలివేలు, ప్రోగ్రాం ఆఫీసర్లు దుర్గం సాయివర్ధన్, జ్యోతి, కాలేజీ సిబ్బంది అనసూయ, గ్రామానికి చెందిన యువకులు మొగిలిపాక మహేష్, రేవెల్లి శివకుమార్, నక్క అరవింద్, అరుణ్, శివ, చరణ్, అక్షయ్, సన్ని, నవ కార్తీక్ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా గోదాదేవికి అష్టోత్తర ఘటాభిషేకం

వలిగొండ, జనవరి 13: మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం గుట్టపైన ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం శ్రీ గోదా దేవికి 108 కళశాలతో అష్టోత్తర శత కలశాభిషేకంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారికి అలంకరణలు, అర్చనలు జరిపించారు. నేడు గోదా రంగనాయకస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఈవో మోహన్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



అమ్మవారికి 108 కలశాలతో అభిషేకం చేస్తున్న అర్చకులు

రాజాపేట: మండలం బొందుగుల గ్రామంలోని బొందుగుల బొగడ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఆదివారం తెల్లవారుజామున భోగి మంటలతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. భోగి మంటలు, గోదాదేవి కల్యాణోత్సవం, అధ్యయనోత్సవం, పరమపదోత్సవం కార్యక్రమాలతో పాటు ఈ నెల 15న ఎడ్ల బండ్ల ఊరేగింపు, 16న కళ్యాణోత్సవం, రథోత్సవం, 17న చక్రతీర్థంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. భక్తుల కోసం చలువ పందిర్లు, నీటి వసతి కల్పించారు. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు జనగామ, సిద్దిపేట, హైదరాబాద్ జిల్లాల నుంచి భక్తులు హాజరవుతారు.



విద్యుద్దీపాల కాంతుల్లో బొందుగుల వేంకటేశ్వరస్వామి ఆలయం

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి, జనవరి 13 : అయోధ్య రామాలయం అక్షింతలు శనివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని ఇంటింటికీ పంపిణీ చేశారు. మార్కండేశ్వర స్వామి దేవాలయం నుండి భక్తులు ఊరేగింపు నిర్వహించారు. అక్షింతలను ఇంటింటికీ వెళ్లి ఇవ్వడంతో పాటు ఈనెల 22న అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఇంటింటా దీపాలు వెలిగించి దీపోత్సవం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ చేనేత సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యం, గోసంరక్షణ సమితి జిల్లా నాయకులు బల్ల దుర్వాసులు, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ నాయకులు కట్కం తుకారాం, చిక్క వెంకటేశం, చిలివేరు లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర పద్మ పురోహిత సంఘం అధ్యక్షుడు రుద్ర పాండురంగశాస్త్రి పాల్గొన్నారు.



మోత్కూరులో అక్షింతలకు పూజలు చేయిస్తున్న భక్తులు

మోత్కూరు : అయోధ్య రాముని అక్షింతలకు మండలంలోని దాచారం సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి, ఇంటింటికీ పంపిణీ చేశారు. మోత్కూరు మునిసిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి గ్రామంలోనూ అయోధ్య రాముని అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచు అండెం రజితరాజిరెడ్డి, అండెం రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, చింతల నర్సిరెడ్డి, చిన్నపిచ్చిరెడ్డి, రవీందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, సూరారం నర్సయ్య, మహేష్, కిరణ్‌కుమార్. బీసు భాషా, చంద్రమౌళి, రాంబాబు, సాయికుమార్ రంజిత్ పాల్గొన్నారు.

పండుగలకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలి



రోడ్డుపైన ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నాగరాజు

ఆత్మకూరు(ఎం), జనవరి 13: సంక్రాంతి సందర్భంగా ఊళ్లకు వెళ్లేవారు ఇంటివద్ద తగిన సూచనలు , జాగ్రత్తలు పాటించాలని స్థానిక ఎస్ఐ డి.నాగరాజు ప్రజలను కోరారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలోని ప్రధాన రోడ్ పైన ప్రజలకు, ప్రయాణికులకు అవగాహణన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పండుగలకు ఊర్లకు వెళ్ళే వారు బంగారం గాని, బంగారపు ఆభరణాలుగాని, నగదు డబ్బులు గాని తమ ఇంట్లో ఉండకుండా చూసుకోవాలని సూచించారు. రాచకొండ పోలీస్ కమిషన రేట్ ఆధ్వర్యంలో రూపొందించిన జాగ్రత్తలను, సూచనలను ప్రజలకు, ప్రయాణికులకు ఎస్ఐ వివరించారు. ఊరికి వెళ్లాలనుకునేవారు ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ రద్దీ

భువనగిరి టౌన్, జనవరి 13: సంక్రాంతి పర్వదిన రద్దీ, నందడి జిల్లాలో నెలకొన్నది. పండుగలను స్వగ్రామాల్లో నిర్వహించుకోవాలనే లక్ష్యంతో ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన పలువురు సొంతిళ్లకు చేరుకుంటుండడంతో గ్రామాలు పండుగ శోభను సంతరించుకుంటున్నాయి. దీంతో రహదారులు, బస్టాండ్‌లు కిక్కిరిసాయి. బస్సుల కోసం ప్రయాణికులు బస్టాండ్లలో పడిగాపులు కాస్తున్నారు. సొంత వాహనాల్లో సొంతిళ్లకు వెళుతుండడంతో రహదారులపై రద్దీ నెలకొంది. పండుగ సామాగ్రి కొనుగోళ్లతో మార్కెట్ కిటకిటలాడుతోంది. రంగులు, పిండి వంటల సామగ్రి తదితర వస్తువుల కొనుగోళ్ల కోసం ప్రజలు దుకాణాలను సందర్శిస్తున్నారు. ఆదివారం భోగి, సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగలను నిర్వహించుకునేందుకు జిల్లా ప్రజలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇళ్లలో సంక్రాంతి నోములు ఆచరించి బొమ్మల కొలువులు ఏర్పాటు చేయనున్నారు. ఆలయాల్లో భోగి రోజున గోదాదేవి కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. పలు సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తుండగా యువత పతంగులను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్నారు. సంక్రాంతి సంప్రదాయ గంగిరెద్దు విన్యాసాలు, భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు రంగవల్లులు, గొబ్బెమ్మల అలంకరణలతో రెండు రోజుల పాటు ఉత్సాహ పూరిత వాతావరణం జిల్లాలో నెలకొననుంది.



ప్రయాణికులతో రద్దీగా ఉన్న భువనగిరి బస్టాండ్

పాలస్తీనా ప్రజలకు అండగా నిలవాలి



యుద్ధోన్మాదుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

ఆలేరు రూరల్, జనవరి 13: పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ అన్నారు. శనివారం ఆలేరులో పాలస్తీనపై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదులు చేస్తున్న దాడులను నిరసిస్తూ సీపీఎం, న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో యుద్ధోన్మాదుల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలస్తీనులపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దురాక్రమణ దాడులను వెంటనే నిలిపివేయాలన్నారు. పసిపిల్లలపై, ఆసుపత్రులపై దాడులు చేస్తూ అమాయకులైన ప్రాణాలను బలిగొంటూ నరమేధం సృష్టిస్తున్నారన్నారు. ఈ మారణహోమానికి కారణం అమెరికానే అని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు జనార్థన్, ఉప్పలయ్య, అడవయ్య, వెంకటేశ్, దేవయ్య, కుమార్, చంద్రశేఖర్, సహదేవ్, కుమార్ ఉన్నారు.

మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ : సీపీఎం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి వెంకటనర్సు

మోత్కూరు, జనవరి 13: ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తన రాజకీయ లబ్ధికోసం బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు విమర్శించారు. శనివారం మండలంలో పొలడుగు గ్రామంలో జరిగిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేండ్ల పాలనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై, ప్రధాని మోదీపై ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి శ్రీరామ నామ జపం చేస్తున్నారన్నారు. అయోధ్య రామాలయాన్ని తమ రాజకీయ లబ్ధికి వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలు పట్టని బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపాలన్నారు. పిట్టల చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కమిటి సభ్యులు దడిపెల్లి ప్రభాకర్, ముత్తమ్మ, సోమరాజు, లక్ష్మణ్, గంగయ్య పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 13: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సీపీఎం మండల సమావేశం జరిగింది. ఈసందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో గత ప్రభుత్వం అనుసరించిన నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా మార్పు కోరుకుని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ఆయన అన్నారు. ఎన్నికల హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి దోడయాదిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు దొంతగోని పెద్దలు, గుంటోజు శ్రీనివాస చారి, తుమ్మల నర్సిరెడ్డి, కడతాల భిక్షం, సుర్విక్రిష్ణ జనిగల నరసింహ, రాచకొండ కృష్ణ, గంగాదేవి భిక్షపతి, సురివి కిరణ్, కేసిరెడ్డి యాదవ రెడ్డి , ఉప్పలపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి కన్నుమూత



రాజిరెడ్డి (ఫైల్)

భువనగిరి రూరల్, జనవరి 13: మండలంలోని హన్మాపురంకు చెందిన సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎడ్ల రాజిరెడ్డి (60) శనివారం ఉదయం అకస్మికంగా మృతి చెందాడు. హన్మాపురం గ్రామాభివృద్ధికి పార్టీలకు అతీతంగా ఆయన ఎంతగానో కృషి చేశారని గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు. రాజిరెడ్డి మృ తదేహంపై జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, వైస్‌ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, నాయకులు సందెల సుధాకర్, కేశపట్నం రమేష్, ఎడ్ల వెంకట్‌రెడ్డి, జనగాం పాండు, ర్యాకల శ్రీనివాస్, పెంట నర్సింహ, నీల ఓం ప్రకాశ్, అతికం లక్ష్మీనారాయణ, ఎల్లారెడ్డి, ధర్మారెడ్డి, నర్సిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

సాయి యాదాద్రి సేవా సంస్థ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ మునిసిపాలిటీ, జనవరి 13: సాయి యాదాద్రి సేవా సంస్థ సేవలు అభినందనీయమని కౌన్సిలర్ ఉబ్బు వరమ్మవెంకటయ్య అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గాదె బాబురావు కుటుంబానికి సాయియాదాద్రి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసపిల్ పరిధిలో కొంతకాలంగా పేదలకు సేవా సంస్థ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు ఢిల్లీ శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, సభ్యులు దాసోజు భిక్షమాచారి, మంచికంటి రమేష్, సిలివేరు శ్రీనివాస్, మహేష్, యువరాజు పాల్గొన్నారు.